సూర్య
దిన పత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 27 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 10



## ఇంటి యజమాకి కన్నం వేసిన పని మనిషి

ముగ్గురు నిదింతులు అరెస్ట్

38 లక్షల విలువ గల బంగారు అభరణాలతో పాటు ఒక కారు స్వాధీనం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




8 లో



# యూత్ ఓట్లే కీలకం...!

### గెలుపోటములను ప్రభావితం చేసేది వీరే

### యువ తరంగం ఎటు వైపో.....

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్లో యువత ఓట్లు కీలకం కాబోతున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేసే సత్తా వీరి చేతిలోనే ఉంది. సగానికి పైగా ఓటర్లు వీరే ఉండటంతో ఎన్నికల్లో నేతల రాత యువతే రాయ నుంది. దీంతో ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలో దిగిన అభ్యర్థులు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారితో పాటు 35 ఏళ్ల యువ ఓటర్ల పై దృష్టి పెట్టారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. వారిని ఆకర్షించేందుకు క్షేత్ర స్థాయిలో ప్రయత్నాలు ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో 18 నుంచి 35 ఏళ్ల వయసు గల ఓటర్ల వాటా సుమారు 45 శాతంపైనే ఉందని మిగతా 2లో..








## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ

పరకాల, ఏప్రిల్ 26, సూర్య న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గౌడ కులస్తులు భక్తి శ్రద్ధలతో కుల పెద్ద బోనంతో బయలు దేరి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ కుల సంఘం పెద్దలు, గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.



# యూత్ ఓట్లే కీలకం....!

మొదటి పేజీ తరువాయి..

రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. రానున్న ఎన్నికల్లో వీరు కీలక పాత్ర పోషించే అవకాశం ఉండడంతో వీరి మద్దతు కూడగట్టేందుకు కాంగ్రెస్, బిజేపి, బీఆర్ఎస్ లు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కొత్తగా నమోదైన ఓటర్లు, 35 ఏళ్ల వయసు వారి వివరాలు సేకరిస్తున్నారు.అయితే ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఈ సారి ఎన్నికల్లో చిన్నా చితక పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం అధిక సంఖ్యలో పోటీలో ఉండే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రధాన పార్టీ లైన బిజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుంది. అయితే లోక్ సభ ఎన్నికల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన వారు కొత్త ఓటర్ల పై ఎక్కువగా దృష్టి సారించారు. 18 సంవత్సరాలు నిండిన వారితో ఓటు నమోదు చేయించారు. దీంతో యువ ఓటర్ల సంఖ్య పెరిగిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన అభ్యర్థులు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిని ఆకర్షించేందుకు క్షేత్ర స్థాయిలో ప్రయత్నాలు ముమ్మరం చేశారని పరిశీలకులు భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లా లో ఉన్న మొత్తం ఓటర్లలో 18 ఏళ్ల నుంచి 35 వారే సగానికి కంటే ఎక్కువ మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థుల భవిత ఈ యువ ఓటర్ల పైనే ఆధారపడి ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో కొత్త గా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారి నుంచి మొదలుకొని 35 ఏళ్ల లోపు ఉన్న వారి పై అభ్యర్థులు ప్రత్యేక దృష్టి సారించారు. లోక్ సభ ఎన్నికల్లో అభ్యర్థుల గోలుపోటములను వారే ప్రభావితం చేయ నుండడంతో వారి ని ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు రంగంలోకి దిగాయి. 40 ఏళ్ల పైబడిన వారు ఎలాగు ఓ కచ్చితమైన అభిప్రాయంతో ఉంటారనే అంచనాల తో 40 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వారి పైనే ప్రత్యేక ఫోకస్ పెట్టాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### చిరు నామాల సేకరణ...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 18 నుంచి 35 ఏళ్ల వయసు గల ఓటర్లంతా చదవు, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలలో పని చేస్తున్నారు. వీరి చిరునామాల సేకరణ ప్రక్రియ లో ఇప్పటికే ప్రధాన పార్టీలు ప్రారంభించాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో వీరే కీలక పాత్ర పోషించారు. దీంతో ప్రధాన పార్టీలైన అభ్యర్థులు ఎన్నికలప్పుడు వీరందరిని తీసుకు రావడానికి ఇప్పటికే కొంత మందికి బాధ్యతలు అప్పగించగా మరి కొంత మందికి అప్పగిస్తున్నారు.

ఇలా ప్రతి నియోజకవర్గంలో యువ ఓటర్లు ఎంత మంది...వలస ఓటర్లలో వీరు ఎంత మంది అనేది లెక్కలు వేసుకుంటున్నారు. వారిని తమ వైపు తిప్పుకోవడానికి వారికి కావాల్సింది ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. ఎక్కువ మంది ఓటర్లున్న నాయకులకు త్వరలోనే తాయిలాలు అందచేస్తామని హామి ఇస్తున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఎవరికి వారే యూత్ ఓటర్లంతా తమకు మద్దతుగా ఉంటారని భావిస్తున్నారు. ఈనేపథ్యంలో యువ ఓట్లు ఎటు వైపో అనే చర్చ కొనసాగుతుంది.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

**పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలను కల్పించాలి**

**వరంగల్ ఎంపి నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్**

**247 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్**

**ఇప్పటి కే 5 కోట్ల 29 లక్షల 51 వేల 587 రూపాయులు సీజ్ చేశాం : ఆర్ఓ ప్రావీణ్య**

**ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ఎన్నికలు ప్రశాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**






హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పార్లమెంట్ పరిధిలోని కలెక్టర్లు, ఏఆర్వోలు, డిసిపిలు, ఏసిపి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్దం చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలను కల్పించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు.ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

### 247 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ : ఆర్ ఓ ప్రావీణ్య

247 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్‌తో పాటు అధిక పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వ్యాప్తంగా 21 ఎఫ్ ఎస్టీ, 21 ఎస్ఎస్ టి, 11 వి ఎస్టీ , 7 అకౌంటింగ్ బృందాలను షిఫ్టుల వారీగా నిత్యం గట్టి నిఘా ఉంచుతూ ఎంసిసి పక్కాగా అమలు చేస్తూ ఎలాంటి ధన , వస్తూ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే 5 కోట్ల 29 లక్షల 51 వేల 587 రూపాయలు సీజ్ చేశామని చెప్పారు. సమీకృత ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 167, సి విజిల్ ద్వారా 3 2, సోషల్ మీడియా ద్వారా ఎన్నికల కు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియ మావళి ఉల్లంఘ నపై 355 ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు చెప్పారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ సమన్వయంతో ఎన్నికలను ప్రశాతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ నవీన్ సైనీ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతవాతావరణంలో నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు ఉండాలన్నారు.హనమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో వరంగల్, పశ్చిమ నియోజకవర్గాలు ఉన్నాయని చెప్పారు. ఎన్నికలు ప్రశాతంగానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వ్యవ పరిశీలకులు దిలీబన్ ధిరజ్ సింగా మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకొని పని చేయాలన్నారు. సమావేశంలో డిసిపి ఎంఎ బారి , రవీందర్, సీతారాం, ఏసిపిలు , జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి

### కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కానున్నారు

### కెసిఆర్ ప్రెస్ మీట్లలో కూర్చొనీ నేను వెలమ దొరను అని చెప్పుకునే దానికి పనికొస్తాడు : ఎమ్మెల్యే డా.మురళి నాయక్



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 26,మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళి నాయక్ అన్నారు.మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గాంధీ పార్కు ఆవరణలో,ఉన్నటువంటి కూరగాయల మార్కెట్లో,స్టేషన్, నెహ్రూ సెంటర్,తొర్రూరు బస్టాండ్, లలో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ నీ బారి మెజార్టీతో గెలిపించాలని ఒక్క అవకాశం ఇచ్చి ఇక్కడ ఎంపీ బలరాం నాయక్ ని కేంద్రంలో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేసే విధంగా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు.ప్రతి షాపు తిరుగుతూ ప్రజలను, కూరగాయలు విక్రయించే ప్రతి షాపుకు వెళ్లి మహిళా చిన్నలను పెద్దలను ముసలవ్వలను ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ తో పాటు అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య కోరారు.బిజెపి యొక్క మతతత్వ రాజకీయాలకు ఎంతోమంది యువత ప్రజలు కొన్ని రాష్ట్రాలు బలవుతున్నా యని ఈ దేశాన్ని ఐక్యం చేయడానికి భారత్ న్యాయ యాత్రతో రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమైక్యతను నింపుతూ దేశ ప్రజలకు ధైర్యంగా అండగా భరోసా ఇస్తున్నటువంటి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశ ప్రజల సమగ్రతను,దేశాభివృద్ధిని దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే విధంగా వారి యొక్క చర్యలు ఉంటాయని ఈసారి ప్రధానమంత్రి గా రాహుల్ గాంధీ ని గెలిపించవలసిందిగా ఇక్కడ మీరు వేసే ప్రతి ఒక్క ఓటు అక్కడ దేశ భవిష్యత్తు మీద ఆధారపడి ఉంటుందని ప్రతి ఒక్కరూ కంకణ భద్రులు ఆయ్యి కాంగ్రెస్ పార్టీకి భారీ ఆధిక్యతను చేకూర్చి పట్టం కట్టాలని వ్యాఖ్యానించారు.మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకులు ఏ ఒక్కరైనా సరే ఈ యొక్క మానుకోట అభివృద్ధికి పార్లమెంటు నుండి తట్టెడు మట్టి తెచ్చి ఇక్కడ పోసిన పాపాన పోలేదని ఈసారి వాళ్లకు తగిన గుణపాఠం చెప్పాలని మళ్ళీ ఎంపీ ఎలక్షన్లో వారికి తగిన బుద్ధి చెప్పి వారి యొక్క మొండి వైఖరి వారి యొక్క నియంతృత్వ పోకూడని బొంద పెట్టాలన్నారు. కెసిఆర్ ప్రెస్ మీట్లలో కూర్చొనీ నేను వెలమ దొరను అని చెప్పుకునే దానికి పనికొస్తాడు తప్ప వేరే ఈ అభివృద్ధి పనుల్లో ప్రతిపక్ష నాయకుడిగా ఇంతవరకు ఎక్కడ గాని కనిపించలేదని ధ్వజమెత్తారు.కావాలని కాంగ్రెస్ పార్టీ మీద అభండాలు వేస్తూ నిజాన్ని అబద్ధం గా మార్చే చర్యలను ప్రజలు చూస్తున్నారని ఇప్పుడు ఉన్నటువంటి ఈ ప్రతిపక్ష హోదా అది కూడా ఉండదని వారికి గట్టి హెచ్చరికను జారీ చేశారు.మహబూబాబాద్ లో మాట్లాడే నాయకులు నోరు దగ్గర పెట్టుకొని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారినీ హెచ్చరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మానుకోట జిల్లా నాయకులు పట్టణ నాయకులు సీనియర్ నాయకులు వార్డు కౌన్సిలర్లు,అయా వార్డు కు సంబంధించిన నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు,యూత్ నాయకులు వివిధ విభాగాల నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





### పట్టణంలో మంచినీటి సమస్యను తీర్చాలని

# రహదారిపై కాలనీవాసులు కాళీ బిందెలతో ధర్నా


మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో బావులు, బోరు బావులలో జలషాయాలు అడుగట్టడంతో తాగునీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మంచినీటి కోసం కాలనీ మహిళలు రహదారి పై కాళీ బిందెలతో ఆందోళన నిర్వహించిన సంఘటన శుక్రవారం నాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని హస్తినా పురం, గోపాలాపురం కాలనీలలో చోటుచేసుకుంది. మున్సిపాలిటీ అధికారులు, కౌన్సిలర్ల పై వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ మహిళ కొమురమ్మ మాట్లాడుతూ పట్టణంలో వేసవిలో బానుడి ఎండ వేడిమి కి బావులలో జలషాయాలు అడుగంటడంతో తాగునీటి కోసం తల్లడిల్లి పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణం లో మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడి గత 15 రోజులుగా తాగు నీరు అందడం లేదని, మంచినీటి సమస్య పై అధికారుల దృష్టికి తీసుకెళ్తే పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. గత 15 రోజుల నుంచి దుస్తులు ఉతకలేదని కనీసం స్నానం చేసి వారం రోజులు దాటిందని ఉదయం లేచిన కానించి పొద్దుపోయేదాకా నీటి అవసరం ఎంతో ఉందని నీరు లేకపోవడం వల్ల మాకు ఏమి తోచట్లేదని ఏక్కడ పని అక్కడే ఉందని ఇప్పటికైనా ట్యాంకర్ ల ద్వారానైనా మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పట్టించుకోని మా కాలనీవాసులకు తాగడానికి మరియు వాడుకోవడానికి నీటిని కాలనీ వాసులకు అందించాలని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో మంచినీటి సమస్యను తీర్చాలని వేడుకున్నారు.



### గీసుగొండలో పనిచేయని వీధి దీపాలు

### అర్ధరాత్రి ప్రమాదాలు





గీసుగొండ ఏప్రిల్ 26 (మేజర్ న్యూస్ సూర్య): గీసుగొండ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు పనిచేయడం లేదని, అర్ధరాత్రి తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపా రు. చాలా విధుల్లో లైట్లు పనిచేయక చీకటిమయంగా ఉందని ,గ్రామంలో సర్పంచ్ పదవీకాలం ముగిసినప్పటి నుండి స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుందని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేక చొరవ చూపి,గ్రామంలో పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మత్తు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## తెలంగాణ ఉద్యమంలో సాయన్నది కీలక పాత్ర

### ఆయన సేవలు మరువలేనివి

### ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

గణపురం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ తొలి మలి ఉద్యమకారుడు దివంగత సాయన్న ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలు మరువలేనివని తెలంగాణ తొలి శాసనసభ సభాపతి, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముక్కెర సాయిలు గౌడ్ దశదిన కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ సిరికొండ హజరై సాయిలు గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ 23 ఏండ్లుగా సాయన్న తన వెంటే ఉండి టీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. పార్టీ కార్యక్రమల్లో చురుకుగా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు, అటు ప్రజల గుండెల్లో అలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్ర వేసున్నారన్నారు. సాయన్న నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారంతో పాటు టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. ఇలాంటి నాయకుడిని కోల్పోవడం బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. భౌతికంగా సాయన్న మన మధ్య లేకపోయినా ఎప్పుడూ మన మనస్సులోనే ఉంటారని అన్నారు. సాయిలు ఆత్మను శాంతి చేకూరాలని ప్రార్థించారు. సాయిలు కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బైరగాని కుమారస్వామి, జన్నయ్య, కసిరెడ్డి వెంకన్న, మామిడి నరసింహస్వామి, మొటపోతుల చందర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్, అకుల తిరుపతి, పులిగిల్ల సమ్మయ్య, కొవ్వూరి శ్రీనివాస్, ల్యాదల్ల శంకర్, రమణాచారి, తదితరులు ఉన్నారు.

## వేసవి సంగీత శిక్షణ శిబిరం ప్రారంభం

వరంగల్ లీగల్: ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య) కాకతీయ యూనివర్సిటీ రెండవ గేటు ఎదురు సందులో ఉన్న శ్రీ అరబిందో సొసైటీ హాలులో వేసవి సంగీత శిక్షణ శిబిరాన్ని నగరానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు వెనుక పల్లి తిరుపతయ్య గురువారం ప్రారంభించారు. డాక్టర్ బండారి జగదీష్ బాబు వరిగొండ కాంతారావు గార్ల సహకారంతో వేసవి సంగీత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు, సంగీత శిక్షకులు బాబు మియా తెలిపారు. ఈ వేసవి సంగీత శిక్షణ శిబిరంలో ఈనెల చివరి వరకు పిల్లలకు పెద్దలకు ప్రవేశం ఉంటుందని సంగీత శిక్షణ శిబిరాన్ని జూన్ 1 వరకు నిర్వహిస్తారన్నారు సంగీతం, లలిత గీతాలు, భజనల యందు ఆసక్తి ఉన్నవారు తన సెల్ నెంబర్ 9866 657769 లో సంప్రదించగలరని నిర్వహకులు బాబు మియా తెలిపారు.

## కాళీమాతకుమొక్కలు

## చెల్లించుకున్న ముస్లిమ్స్ కుటుంబం

### యాటపోతుతోబోనంఎత్తి మగ్బుల్



నెల్లికుదురు ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య): హిందూ ముస్లిం భాయి భాయి అనే పదానికి అర్థం పట్టేలాకాళీమాతకుముక్కులు చెల్లించుకున్న ముస్లింమైనార్టీ కుటుంబం .శుక్రవారం మండలంలో నిమదనతుర్తి గ్రామానికి చెందినఎండిమబ్దుల్ బాయ్ కుటుంబం హైదరాబాదు లోనికాళీమాత ఆలయంలోకుటుంబ సమేతంగబ్యాండ్ మేళాలతోశివసత్తుల యాటపోతుల బోనాల ఎత్తుకొనిఘనంగా ముక్కలు చెల్లించుకున్నారు.వారితోకుటుంబ సభ్యులుఎండి హుస్సేన్ భాషాభి, ఎండి పర్వీన,కరిష్మా,సమీనా,రియాజ్,ఎండి అప్సర్ పాషా,పర్వత విగ్నేష్ తదితరులు ఉన్నారు.

# మానసిక ఒత్తిడిని జయించి ముందుకు సాగాలి



### జిల్లా కలెక్టర్ భావిష్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య: మానసిక ఒత్తిడిని జయించి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు, ఉపాధి హామీ పథకం పనులు తదితర అంశాలపై శుక్రవారం ఎంపిడీవోలు, డిపివోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ, టి ఎస్ ఈ డబ్ల్యూ ఐడిసి ఇంజినీరింగ్, పంచాయతి క విద్యా శాఖ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఘన్పూర్ మండలం, కరకపల్లి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పల్లెబోయిన శ్రావణి మరణానికి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బయం, దిగులుతో సమస్యలు అధికమవుతాయని, వాటన్నిటినీ అధిగమిస్తూ ధైర్యంగా జీవించాలని అన్నారు. విధుల నిర్వహణలో ఏదేని సమస్య వస్తే ఎంపిడిఓ, డిపిఓ దృష్టికి తేవాలని అక్కడ పరిష్కారం కాని పక్షంలో నేరుగా తనకు తెలియ చేయాలని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4-7 గంటల వరకు కలెక్టరేట్ నందు అందుబాటులో ఉంటానని కార్యదర్శులు నేరుగా కలసి సమస్యను చెప్పాలని తెలిపారు. సమస్యను మనలోనే దాచుకుని మదన పడటం వల్ల అది అనేక రుగ్మతలకు దారి తీస్తుందని, తద్వారా మనసులో మానసిక సంఘర్షణ జరిగి ఆత్మహత్యల వైపు నడిపిస్తుందని అన్నారు. ఎలాంటి బిడియం లేకుండా నిస్సంకోచంగా తెలియచేయడం వల్ల వత్తిడి తగ్గి మనసు ప్రశాంతత సంతరించుకుంతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సిబ్బంది విధుల పట్ల సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, నిధులు మంజూరులో అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విధుల పట్ల క్రమశిక్షణ, అంకితభావం కలిగి ఉండాలని, మానసికంగా



కృంగిపోయి క్షణికావేశంలో అఘాయిత్యాలకు పాల్పడి విలువైన ప్రాణాలను తీసుకోవద్దని సూచించారు. ప్రతి వ్యక్తి జీవితంలో ప్లస్, మైనస్ లు ఉంటాయని వాటిని అధిగమిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలే కానీ నావల్ల కాదని ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి తనువు తాలించడం సమస్యకు పరిష్కారం కాదని తెలిపారు. ప్రతి ఒక్కరికి వారి వారి స్థాయిని బట్టి సమస్యలు ఉంటాయని, ప్రపంచంలో సమస్యలు లేని మనుషులు ఉండరని, ప్రతికూల పరిస్థితిల్లో కూడా మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు విజ్ఞప్తి మేరకు స్టడీ టూర్లు, వత్తిడి అధిగమించేందుకు మెడిటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గ్రిడ్ ఈ ఈ మాణిక్యరావు, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎపివోలు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ' కీర్తి 'నగర్ విద్యార్థినికి సన్మానం

### అభినదించిన కార్పొరేటర్

### సుంకరి మనీషా శివ కుమార్



గీసుగొండ :ఏప్రిల్ 26 (మేజర్ న్యూస్ సూర్య ): మండలం లోని 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్ కు చెందిన నమిలికొండ కిరణ్ కుమార్ కూతురు ఎన్ కీర్తి ఇటీవల విడుదలైన ఇంటర్ ఎంపీసీ ఫలితాల్లో 467/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించడంతో డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ విద్యార్థిని అభినందించి, సన్మానించారు. రానున్న రోజుల్లో మరింత ప్రతిభ కనబరిచి డివిజన్ కు జిల్లాకు పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమలాకర్ ,వెంకటేశ్వర్లు ,వేణు ,రవి , సట్ల గీతారాణి ,కిరణ్ కుమార్,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీకే

### ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్

కాటారం, ఏప్రిల్ 26, మేజర్ సూర్య న్యూస్: మాదిగ జాతిని తాకట్టు పెట్టే వారే బిజెపి, బి ఆర్ ఎస్ కు మద్దతు తెలుపుతున్నారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. కాటార మండలం గంగారం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ని మాదిగలంతా కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నారని స్పష్టం చేశారు. దొంగ హామీలతో మాదిగలను మోసం చెయ్యాలని చూస్తున్న బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలకు మాదిగలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో టిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేయలేకపోయిందని విమర్శించారు. పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను అధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు గద్దల రమేష్, కోశాధికారి నీలాల సమ్మయ్య, యూత్ అధ్యక్షులు కనకం రాకేష్, దామార సమ్మయ్య, తోటపల్లి రాజబాబు, చంద్రగిరి ఎల్లారి, మంతెన వసంత్, శనిగరం నగేష్, నీలాల మహేష్, మంతెన సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# తాగు ,సాగునీటి వనరుల పై శ్రద్ధ చూపాలి

## ఎంపీపీ మార్క సుమలత రజినీకర్

ఆత్మకూర్ ఏప్రిల్ 26,(సూర్య న్యూస్): తాగు, సాగునీటి వనరుల పైన సంబంధిత అధికారులు వృధా కాకుండా శ్రద్ధ వహించాలని ఎంపీపీ మార్క సుమలత రజినీకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశౌ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుమలత మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని మంచినీటి సరఫరా అంతరాయం కలగకుండా నీటి వనరులను అన్వేషించి ప్రజలకు తాగునీరు అందించాలని ఆమె అధికారులకు సూచించారు. సమావేశంలో పలువురు ఎంపీటీసీలు చెరువులు కుంటల్లో మోటార్లు బిగించి కొంతమంది రైతులు సాగునీటి దోపిడికి పాల్పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఐబి అధికారుల పర్యవేక్షణ కరువైందని మండిపడ్డారు. దీంతో ఎంపీపీ కలగజేసుకొని తూములు తెరిచి అక్రమంగా సాగు నీటి చోరీకి పాల్పడుతున్న వారి పైన పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు నీరుకుల్లా ఎంపిటీసీ అరుణ్ గాంధీ కరెంటు సమీక్ష పైన కలుగజేసుకొని మాట్లాడుతూ వ్యవసాయ బావుల లైనులకు గృహాలకు కనెక్షన్ ఇవ్వడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు దీంతో ఏఈ రవికుమార్ అలాంటి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నీరుకుల్లా క్రాస్ రోడ్ వద్ద కరెంట్ ఇబ్బందులను ఏఈ దృష్టికి తీసుకురా గా నేషనల్ హైవే అధికారులు విద్యుత్ సంస్థకు బకాయి చెల్లించాలని వివరించారు. ఎంఈఓ రమాదేవి విద్య ప్రమాణాలపై నివేదిక చదువుతుండగా పాఠశాలలో మౌలిక




సదుపాయాల పైన ఎం ఈ ఓ తో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే ఫోన్ ఎత్తడం లేదని పలువురు సమావేశంలో మండిపడ్డారు ఉపాధి హామీ పనుల్లో పనిచేస్తున్న కూలీలకు ఓ ఆర్ ఎస్ చలు వ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన వసతులు కల్పించాలని ఎంపీపీ ఏపీవోను ఆదేశించారు. కూలీల రేట్ల పట్టిక పని వివరాలను బ్యానర్ ద్వారా ఉపాధి హామీ సిబ్బంది సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు మండల ప్రత్యేక అధికారి రాజేందర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి పి ఆర్ డి ఈ భాను కుమార్ ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి, ట్రాన్స్ కో ఏ ఈ రవికుమార్, డిప్యూటీ తాసిల్దార్ సంగీత ఆర్ ఐ రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఎర్లీ చైల్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం



## ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ

చెన్నారావుపేట ఏప్రిల్ 26 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఎర్లీ చైల్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ మాట్లాడారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు ఆటపాటలతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో విద్యాబోధన జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు వేసవిలో తమ పిల్లల విద్య పట్ల దృష్టి కేంద్రీకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దేవమ్మ, లక్ష్మీ బాయి, శౌరీలు, విజయ, సరోజన, మంజుల, సునిత, ఆయాలు సరిత, కొమురమ్మ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

కాటారం, ఏప్రిల్ 26, మేజర్ సూర్య న్యూస్: లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఆయా ప్రాంతాలలో ఎక్సైజ్ పోలీసులు గుడుంబా స్థావరాలపై ముమ్మరంగా దాడులు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ సూపర్డెంట్ ఆదేశాల మేరకు కాటారం, భూపాలపల్లి, డి టి ఎఫ్ టీం తో గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహించారు. కాటారం మండలంలోని గట్లకుంట, గంగారం, మలహర్ మండలంలోని కొయ్యూరు తండా, అద్వాల పల్లి దాడులను నిర్వహించి ఆరుగురి పై కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గంగారం గ్రామానికి చెందిన లావుడియా





సారయ్య నాయక్ ,లావుడియా నరసింహ నాయక్ అను ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసిన తెలిపారు. వారి స్థావరాలపై దాడి చేసి 2900 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. 45 లీటర్ల గుడుంబా, 50 కేజీల బెల్లం, 50 కేజీల చక్కెర రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు , ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ టి నరేందర్, భూపాలపల్లి సీఐ రమ్య రెడ్డి, డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ రాజ సమ్మయ్య, కాటారం సబ్ ఇన్స్పెక్టర్ బి కిష్టయ్య, భూపాలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రబ్బాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కేంద్రంలో మళ్ళీ బిజెపి అధికారంలోకి రాబోతుంది

## ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్



మహబూబాబాద్,టౌన్ ,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్రంలో మళ్లీ బిజెపిని అధికారంలోకి వస్తుందని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ అన్నారు. పదేళ్ల మోడీ పాలనలో దేశం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలంతా నరేంద్ర మోడీ పాలనను కోరుకుంటున్నారన్నారు రాష్ట్రంలో 10 నుండి 12 స్థానాల్లో బిజెపి గెలుస్తుందన్నారు ఎన్ని పార్టీలు వచ్చినా మోడీని కదిలించలేరని ఎందుకంటే ఆయన వెంట దేశ ప్రజలు ఉన్నారని తెలిపారు పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నది ఒక్క బీజేపీ పార్టీనేన్ని గత వందల సంవత్సరాలుగా జరగని రామ మందిరం నిర్మించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ దే అన్నారు. దేశంలో ఏక్కడికి వెళ్లిన మూడోసారి మోడీ ప్రధానమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమన్నారు ప్రచారానికి ఎక్కడికి వెళ్లిన ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. మహిళలు యువకులు నిరుద్యోగులు రైతులు ఇలా అన్ని వర్గాలకు చెందిన ప్రజలు బిజెపికే ముగ్గ చూపుతున్నారని తెలిపారు పదెండ్ల మోడీ పాలనలో దేశం ఆర్థికంగా ప్రగతిపథంలో పురోగమిస్తుందని, ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టిన ఘనత మోడీ గారికి దక్కిందన్నారు విద్యావేత్త ఈ ప్రాంత ఆర్థిక సామాజిక భౌగోళిక పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి ప్రజలకు సేవ చేయాలని సంకల్పం కలిగిన ప్రొఫెసర్ ఆజ్మీర సీతారాం నాయక్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. ఈ నెల 30వ తారీఖున మహబూబాబాద్ లో ఓబీసీ సామాజిక సమ్మేళనం జరుగుతుందని తెలిపారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్

## కాంగ్రెస్‌లో చేరిన జంగా కుమార్

## ఆహ్వానించిన ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి, ఏప్రిల్ 26, సూర్య న్యూస్: పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో వర్ధన్నపేట నియోజకవర్గంలో మారుతున్న పరిణామాలు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగా కుమార్ యాదవ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ఆహ్వాన మేరకు జంగా కుమార్ యాదవ్ హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు ఎమ్మెల్యే నాగరాజ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కొత్త పాత అని తేడా లేకుండా కలుపుకుపోవాలని పిలుపునిచ్చారు అనంతరం జంగా కుమార్ యాదవ్ ఎమ్మెల్యే గారికి అందించి శాలువాతో సత్కరించారు అనంతరం తనపై నమ్మకంతో ఆహ్వానించిన ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటారని తెలిపారు.

## గణిత ఉపాధ్యాయుడు కుమారస్వామి గుండెపోటుతో మృతి



గూడూరు ఎప్పుడు 26 మేజర్ న్యూస్ (సూర్య ) మండల కేంద్రంలోని అరవింద హైస్కూల్ ఆదర్శ హైస్కూల్లో గణిత పాఠ్యం శాన్ని గత 25 సంవత్సరాలుగా కొన్ని వేల మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను వెలుగు లోకి తీసుకొచ్చిన కల్మషం లేని గొప్ప ఉపాధ్యాయుడుగా మండ లంలో మంచి పేరున్న జున్నూరు కుమారస్వామి గత కొన్ని రోజు లుగా అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 3 గంటలకు మృతి చెందారు వీరి మృతితో మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి కుమారస్వామి అంతిమయాత్రలో వందల సంఖ్యలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళాలు

### రెండు లక్షల 54 వేల విరాళం అందచేసిన సింగరి రాజ్ కుమార్



గీసుగొండ ఏప్రిల్ 26 ( మేజర్ న్యూస్ సూర్య ): మండలం లోని రాం పురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణా నికి, .ద్వజస్తంభం, నవగ్రహ విగ్రహాల కోసం సింగరి రాజ్ కుమార్ రెండు లక్షల 54 వేల రూపాయల విరళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ తాబేటీ వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ ను వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్ కుమార్, మాజీ సర్పంచ్ గోపి ,గ్రా మస్తులు సన్మానించారు.కాగా ఆలయ నిర్మాణం కోసం తాబేటీ వీరస్వామి 25000 ,దర్శనాల కుమారస్వామి రాజు సోదరులు 25000, తాబేటి నరేందర్ 10116 , ఉపసర్పంచ్ శివ 10000 అందజేశారు కార్యక్రమంలో కమిటీ చైర్మన్ తాబేటీ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ శ్రావ్య భరత్ కుమార్ ,మాజీ సర్పంచ్ గోపి, తాబేటి నరేందర్ ,బొమ్మగాని చందన్, తాబేటి సదానందం, బాలస్వామి, కోర్నేల్, కుమార్ స్వామి పాల్గొన్నారు.

## ఇంటర్‌లో స్టేట్ ర్యాంకులు సాధించిన

# ముస్లిం మైనార్టీ విద్యార్థినిలకు సన్మానం

### విద్యార్థినిలకు శాలువాతో సత్కరించి ఘన సన్మానించిన ముస్లిం మత పెద్దలు



భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన ముగ్గురు ముస్లిం మైనార్టీ విద్యార్థినిలు ఇంటర్మీడియట్లో స్టేట్ ర్యాంకులు సాధించారు. శుక్రవారం మసీదు వాడలో విద్యార్థులను మైనార్టీ నాయకులు శాలువలతో సన్మానించారు .మండల కేంద్రానికి చెందిన ఖలీల్( రైతు) మూడవ సంతానమైన హీనా ఇంటర్ సీఈసీ గ్రూప్ రెండవ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 986 మార్కులతో సీఈసీ లో స్టేట్ మొదటవ ర్యాంకు సాధించింది, అలాగే షేక్ రబ్బాని (ప్రైవేట్ టీచర్) కూతురు ఆబిద తంజీద్ మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్లో 470కి 466 మార్కులతో స్టేట్ మూడవ ర్యాంక్ సాధించింది.రెహమాన్( ఎలక్ట్రిషన్) కూతురు సానియా బైపిసి రెండవ సంవత్సరంలో1000 మార్పులకు 980 మార్కులు సాధించింది. కాటారం మండలం మద్రిపల్లి గ్రామానికి చెందిన అహ్మద్ బేగ్ కుమారుడు మీర్జా ఇశ్రాన్ బేగ్ ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో వేయి మార్కులకు 944 మార్కులు సాధించాడు.కాటారం మండలం చింతకాని గ్రామానికి చెందిన ఎండి కలీం( రైతు) కూతురు ఎండి మైమున్ ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూప్లో 1000 మార్కులకు 937 మార్కులు సాధించింది. మహ ముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన ఇంతియాజ్ అలీ( రైతు కూలీ) కూతురు హాజీర మహీన్ ఇంటర్ రెండవ సంవత్సరం బైపిసి గ్రూపులో 1000 మార్కులకు 926 మార్కులు సాధించింది.గారేపల్లి చెందిన అబ్బాస్( చిరు వ్యాపారి) వారి సంతానం అదిబా ఇంటర్ రెండవ సంవత్సరంలో సీఈసీ గ్రూపులో వెయ్యి మార్కులకు 931 మార్కులు సాధించింది. మండల కేంద్రానికి చెందిన ఇలియాజ్ (ఎలక్ట్రిషన్) కూతురు షాపియా ఇంటర్ ఫలితాల్లో రెండవ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో వేయి మార్కులకు 912 మార్కులు సాధించింది.గారేపల్లి గ్రామానికి చెందిన షేక్ బాజీ( మెకానిక్) కూతురు షేక్ మహబూబ్ బి ఇంటర్ రెండవ సంవత్సరంలో బైపిసి గ్రూపులో 1000 మార్కులకు 908 మార్కులు సాధించింది. ముస్లిం మైనార్టీ కి చెందిన విద్యార్థినిలు స్టేట్ ర్యాంకులు సాధించడంతోపాటు 1000 మార్కులకు 900 మార్కులు దాటడంతో ముస్లిం మైనార్టీ కి చెందిన ముస్లిం పెద్దలు గారేపల్లి మస్జిద్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అమీర్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పూలమాలవేసి శాల్వాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లింస్ పెద్దలు తల్లిదండ్రులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినిలు చదువులో రాణించడంతోపాటు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నంత చదువులో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించాలని , ఇలాగే విద్యార్థినిలు కష్టపడి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వీరికి గుర్తించి పై చదువులకు అన్ని విధాలుగా తోడ్పడాలని వారు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని నాయకులు కాలనీవాసులు ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నిరుపేద విద్యార్థినిలు విద్యార్థులు తమ ప్రతిభను చాటడంతో ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌసుద్దీన్, మీర్జా సిద్ధిక్ బేగ్, ఎండి అన్వర్ హుస్సేన్, ఎండి ఖలీల్, ఇస్మాయిల్, ఎండి అబ్బాస్, ఎండి రాహుఫ్ పాషా, ఎండి నసిర్, జానీ ,మొబీన్, బషీర్ ,సలీం ,షేక్ బాజీ, సర్దార్, అష్రాఫ్, సుభాని, ఎండి బాబర్ , మంజూర్, మహమ్మద్ ఇంతియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# బీసీలలో వర్గీకరణ జరిగినట్లు ఎస్సీ వర్గీకరణ జరగాలి

### సంస్కృతి సాంప్రదాయాలను పునర్దరించెందుకే కాంగ్రెస్ ఎమ్మార్పీఎస్

### కాంగ్రెస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల మహర్షి



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : బీసీలు వర్గీకరణ జరిగినట్లుగానే ఎస్సీ లో కూడా వర్గీకరణ జరగాలన్నదే కాంగ్రెస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లక్ష్యమని కాంగ్రెస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఓట్ల మార్పి అన్నారు. శుక్రవారం హనుమ కొండ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహర్షి మాట్లా డుతూ భారతదేశంలో 3000 కులాలు 25వేల ఉపకులాలు ఉండే కానీ నేడు 5000 ఉప కులాలు మాత్రమే ఉన్నాయి అంటే 20వేలకు పైగా ఉపకులాలు కనుమరుగయ్యాయి అందులో ఎస్సీ కి చెందిన ఉపకులాలే ఎక్కువ ఇది రాబోయే రోజుల్లో భారతదేశం యొక్క ఉనికిని, సంస్కృతి, సాంప్రదాయాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది అన్నారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దళితులపై దాడి చేస్తూనే ఉన్నారు. మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే దళితులు బతికే పరిస్థితి లేదు కాబట్టి రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా బిజెపి పార్టీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారతదేశ దళితులారా మేలుకో రథయాత్రను చేపడుతున్నామని తెలిపారు. బిజెపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులపై అత్యాచారలు, దళితులపై మలమూత్ర విసర్జన, దాడి ఇలా ఎన్నో చోట్ల అవమానించారు. నగ్నంగా ఊరేగింపు చేశారు. మణిపూర్ లాంటి సంఘటనలు దేశంలో అనేక చోట్ల జరిగాయి వాటిని మళ్లీ గుర్తు చేసే సమయం ఆసన్నమైంది ఈ రథయాత్ర ద్వారా తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల్లో కేవలం దళిత వాడలలో తిరిగి దళితులు మేలుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కాంగ్రెస్ ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జూపాక కిరణ్, కోశాధికారి కొండేటి సుకుమార్, ఉపాధ్యక్షులు పవన్ , చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను బలపరచండి



### కడియం కావ్య ను గెలిపించండి

### నేదునూరి జ్యోతి

### భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

హసన్ పర్తి, ఏప్రిల్ 26, సూర్య న్యూస్: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి రాజ్యాంగం సంక్షోభంలోకి నెట్టబడి పౌర హక్కులు ధ్వంసం చేయబడుతున్నాయని నేదునూరి జ్యోతి ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది శుక్రవారం రోజున కాజీపేట ఏ ఆర్ నగర్ లో దీన అధ్యక్షతన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశాన్ని 10 సంవత్సరాలలో విధ్వంసకర విధానాలు అవలంబిస్తూ సమాజంలోని వివిధ సెక్షన్ల మధ్య విభేదాలను సృష్టించు మతోన్మాదాన్ని కులోన్మాదాన్ని సృష్టిస్తూ ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై తీవ్రమైన దాడులు చేయడానికి తీవ్రంగా నేదునూరి జ్యోతి ఖండించారు కాంగ్రెస్ ను బలపరచడం ద్వారా వరంగల్ నియోజకవర్గం నుండి కడియం కావ్యం గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని లౌకిక వ్యవస్థను బలోపేతం చేయడానికి దోహదపడుతుందన్నారు ప్రధాని మోడీ ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో 3.8 లక్షల కోట్ల రూపాయలు స్కాం చేసి ఉదారంగా ప్రాజెక్టులను లంచాలు ఇచ్చిన వారికి కేటాయించడం జరిగిందన్నారు విలువలతో ప్రజాస్వామ్య యుతంగా పరిపాలిస్తున్న ప్రతిపక్ష రాష్ట్రాలను ఐటి ఈడి సిబిఐ దాడులు చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులను అరెస్టు చేయిస్తూ జైలకు పంపడం ప్రజా స్వామిక వాదులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు 10 సంవత్సరాల భాజాపాలనలో 183. 67 లక్షల కోట్ల అప్పు భాజపా చేసిందని దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి 1. 51 లక్షల అప్పు వేయడం జరిగిందని పేర్కొన్నారు అనంతరం హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ దేశంలో రైతుల యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి వందలాది రైతుల ప్రాణాలు బలిగొన్నదని కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి గతంలో కార్మిక వర్గం సాధించుకున్న హక్కుల్ని కోల్పోవడం జరిగిందని రైతు కార్మిక హక్కుల్ని కాపాడుకొనుటకు కాంగ్రెస్ను గెలిపించాలని పిలుపునిచ్చారు ఈనెల 29న వరంగల్ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ లో జరుగు కడియం కావ్య గెలుపును కోరుతూ జరిగే ప్రజా సదస్సును ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చార ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ను బలపరచండి కడియం కావ్య ను గెలిపించండినేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి రాజ్యాంగం సంక్షోభంలోకి నెట్టబడి పౌర హక్కులు ధ్వంసం చేయబడుతున్నాయని నేదునూరి జ్యోతి ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది శుక్రవారం రోజున కాజీపేట ఏ ఆర్ నగర్ లో దీన అధ్యక్షతన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశాన్ని 10 సంవత్సరాలలో విధ్వంసకర విధానాలు అవలంబిస్తూ సమాజంలోని వివిధ సెక్షన్ల మధ్య విభేదాలను సృష్టించు మతోన్మాదాన్ని కులోన్మాదాన్ని సృష్టిస్తూ ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై తీవ్రమైన దాడులు చేయడానికి తీవ్రంగా నేదునూరి జ్యోతి ఖండించారు కాంగ్రెస్ ను బలపరచడం ద్వారా వరంగల్ నియోజకవర్గం నుండి కడియం కావ్యం గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని లౌకిక వ్యవస్థను బలోపేతం చేయడానికి దోహదపడుతుందన్నారు ప్రధాని మోడీ ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో 3.8 లక్షల కోట్ల రూపాయలు స్కాం చేసి ఉదారంగా ప్రాజెక్టులను లంచాలు ఇచ్చిన వారికి కేటాయించడం జరిగిందన్నారు విలువలతో ప్రజాస్వామ్య యుతంగా పరిపాలిస్తున్న ప్రతిపక్ష రాష్ట్రాలను ఐటి ఈడి సిబిఐ దాడులు చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులను అరెస్టు చేయిస్తూ జైలకు పంపడం ప్రజా స్వామిక వాదులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు 10 సంవత్సరాల భాజాపాలనలో 183. 67 లక్షల కోట్ల అప్పు భాజపా చేసిందని దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి 1. 51 లక్షల అప్పు వేయడం జరిగిందని పేర్కొన్నారు అనంతరం హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ దేశంలో రైతుల యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి వందలాది రైతుల ప్రాణాలు బలిగొన్నదని కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి గతంలో కార్మిక వర్గం సాధించుకున్న హక్కుల్ని కోల్పోవడం జరిగిందని రైతు కార్మిక హక్కుల్ని కాపాడుకొనుటకు కాంగ్రెస్ను గెలిపించాలని పిలుపునిచ్చారు ఈనెల 29న వరంగల్ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ లో జరుగు కడియం కావ్య గెలుపును కోరుతూ జరిగే ప్రజా సదస్సును ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చార ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మాలోత్ శంకర్ మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి రాజమణి, ఏంజు పెళ్లి లావణ్య ఎండి అనిత చంక పెళ్లి స్వరూప రాయబారం అనిత వాస్కుల లక్ష్మి రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు



### కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్

### ఐలాపూర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ

కన్నాయిగూడెం, ఏప్రిల్ 26(మేజర్ న్యూస్ సూర్య): సంఘవిద్రోహ శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వకూడదని కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని ఐలాపూర్ గ్రామపంచాయతి పరిధిలోని గొత్తికోయగూడెంలో కమ్యూనిటీ మరియు కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.. గూడెంలోనికి అనుమానిత వ్యక్తులు వచ్చిన యెడల సమాచారం ఇవ్వాలన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఐ సురేష్ ఈ సందర్భంగా సూచించారు. అదే విధంగా గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలైన పోలీసుల దృష్టికి తీసుకువస్తే తప్పకుండ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామంలోని శౌలం కోసయ్య గత నెల రోజుల క్రితం దొడ్ల కొత్తూరు వద్ద ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుని యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వైద్య ఖర్చుల నిమిత్తం



3వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన వదువరులకు బాలకిశోర్ రెడ్డి కానుక

గీసుగొండ ఏప్రిల్ 26 ,(మేజర్ న్యూస్ సూర్య) శాయంపేట (హ) లోని గాలి ధనరాజ్- లావణ్య గార్ల విందు కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అందించిన కానుకలను కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి ద్వారా వదువరులకు అందచేసి ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో దాడి శివ సొసైటీ డైరెక్టర్,శాయంపేట గ్రామ పార్టీ అధ్య క్షులు రమేష్ , మాదాసి రాంబాబు ,తోట కమలాకర్, తుప్పరి ఉదయ్ , గాలి శివరాజ్, గాలి యాకయ్య, కొంగర సృజన్, మైనుద్దీన్, గాలి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

### ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి గా సురేష్

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

చెన్నారావుపేట ఏప్రిల్ 26 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట గ్రామపంచాయతీ కార్యదర్శి బొర్ర రాజేందర్ ను సస్పెన్షన్ చేస్తూ ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శిగా కాసర్ల సురేష్ ను నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నారావుపేట గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న రాజేందర్ చెన్నారావుపేట గ్రామపంచాయతీలో ఇంటి నిర్మాణం చేయుటకు అనుమతి పత్రం జారీ చేయడంలో విధివిధా నాలు పాటించకుండా ఆన్ లైన్ లో కాకుండా ఆఫ్ లైన్ లో అనుమతి ఇచ్చినందుకు చెన్నారావుపేట గ్రామానికి చెందిన జున్నుతుల మహేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి కల్పన, నర్సంపేట ఇన్చార్జి డిఎల్ పిఓ వెదవతితో పూర్తిస్థాయిలో విచారణ చేయించి వారి నివేదికల ఆధారంగా రాజేందర్ ను సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు. చెన్నారావుపేట గ్రామ ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి గా అమీనాబాద్ గ్రామ గ్రేడ్- 2 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కాసర్ల సురేష్ ను నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## మీరు చేసిన అభివృద్ధి చూపెట్టండి

## నేను చేసిన అభివృద్ధి చూపిస్తా

### బిజెపి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్

గూడూరు ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య ): మీరు చేసిన అభివృద్ధిని చూపించండి నేను చేసిన అభివృద్ధిని చూపిస్తానని బిజెపి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ అన్నారు మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో గుండెబోయిన మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాద్ నియోజకవర్గ బిజెపి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ మాట్లాడుతూఒకరు పది సంవత్సరాలుగా పాలించిన టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటూ ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదు అని, మరొకరు కేంద్రమంత్రిగా ఉంటూ కూడా ఎక్కడ అభివృద్ధి పనులను చేయించలేదని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ కు టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కవితకు బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ సవాలు విసిరారు. నేను చేసిన అభివృద్ధి పనులను కరపత్రంతో సహా మీ ముందుకు వస్తానని మీరు చేసిన అభివృద్ధి పనులను వివరించాలని ఆ పార్టీ నాయకులు ఎక్కడ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బలరాం నాయక్ కేంద్ర మంత్రిగా ఉంటూ మహబూబాబాద్ జిల్లాను విస్మరించి ఎక్కడ ఎటువంటి అభివృద్ధి పనులను చేయలేదు అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కవిత 10 సంవత్సరాలు అధికారంలో ఉంటూ కూడా మానుకోట జిల్లాలో ఎక్కడ ఎటువంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. నేను ఐదు సంవత్సరాల కాలంలో ఎంపీగా ఉన్న తరుణంలో ఉమ్మడి జిల్లాలో అనేక అభివృద్ధి పనులను తీసుకువచ్చానని ఇప్పటికీ ఆ పనులు కొనసాగుతూనే ఉన్నాయని సీతారాం నాయక్ అన్నారు.నేను చేసిన అభివృద్ధి పనులను కరపత్రంలో ప్రజల క్షమాక్షంలో నిరూపిస్తా మీరు గనుక అభివృద్ధి పనులు చేస్తే నిరూపించడానికి సిద్ధమా అంటూ ఇరు పార్టీ నాయకులకు బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ సవాలను విసిరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులతో పాటు జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి యజమాకి కన్నం వేసిన పని మనిషి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: తాను పని చేస్తున్న ఇంటి యజమానికి కన్నం వేశారు. యాజమాని ఇంటిలో నే ప్రియుడు, అక్క తో కలిసి 38 లక్షల విలువ గల బంగారు అభరణాలు చోరి చేయగా శుక్రవారం చోరికి పాల్పడిన ముగ్గురు నిందితులను సుబేదారి పోలీసుల అరెస్ట్ చేసి వారి నుండి 38 లక్షల విలువ గల బంగారు అభరణాలతో పాటు ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కత్రి కళ్యాణి అలియాస్ తునిగర్ కళ , మూడు చంటి , మౌర్య సునీతలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అరెస్ట్ కు సంబంధించి సిపి అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్ట్ చేసిన కత్రి కళ్యాణి హనుమకొండలోని సంతోష్ నగర్ లో నివాసం ఉంటున్న డాక్టర్ కీసర ఇంద్రా రెడ్డి ఇంటికి గత కొద్ది కాలంగా పని మనిషి గా పని చేస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో నిందితురాలు తన యజమాని ఇంటిలో పెద్ద మొత్తంలో బంగారు అభరణాలను ఉన్నట్లుగా గుర్తిం చిన నిందితురాలు జల్సా జీవితాన్నిగాడపాలానే ఆశ కలిగిందని చెప్పారు. దీనితో నిందితురాలు గత ఫిబ్రవరి నెలలో మిగితా నిందితులైన తన ప్రియుడు మూడు చంటి, అక్క సునీతతో కలిసి ఇంటి యాజమాని ఇంటిలో 650 గ్రాముల బంగారు అభరణాలను నాలుగు దాఫాలుగా చోరి చేసినట్లు తెలిపారు. చోరి చేసిన బంగారాన్ని నిందితులు అమ్మి ఒక కారును కొనుగోలు చేశారు. తన ఇంటిలో అభరణాలు చోరి కావడంతో ఇంటి యాజమాని సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సిపి తెలిపారు.

కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారని పోలీసులకు అందుబాటు ఉన్న అధునిక పరిజ్ఞానాన్ని వినియోగించు కొని నిందితులను గుర్తించి నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తన సిబ్బంది తో కలిసి ఫారెస్ట్ కార్యాలయం ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమ యంలో అనుమానస్పదంగా వస్తున్న కారు ను తనిఖీ చేసినట్లు చెప్పారు. కారులో నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు డాక్టర్ ఇంటిలో పాల్పడిన చోరి ని ఆంగీకరించినట్లు తెలిపారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబర్చిన సెంట్రల్ డిసిపి అబ్దుల్ బారి, హనుమ కొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యానారాయణ రెడ్డి, ఎస్సైలను, ఇతర పోలీస్ సిబ్బందిని సిపి అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# రైతుల పక్షపాతి బిజెపి ప్రభుత్వం

## రైతులను మోసం చేసిన బిఆర్ఎస్,

## కాంగ్రెస్ లకు గుణపారం చెప్పాలి

## భారీ మెజార్టీతో ఆరూరి రమేష్ ను గెలిపించాలి

## వరంగల్ పార్లమెంటరీ ప్రభారి మురళీధర్ గౌడ్



పరకాల, ఏప్రిల్ 26, సూర్య న్యూస్: రైతుల పక్షపాతి బిజెపి ప్రభుత్వం ఆని వరంగల్ పార్లమెంటు ప్రబారి మురళీధర్ గౌడ్ అన్నారు. పరకాల పట్టణంలోని మయూరి గార్డెన్ లో వరంగల్ పార్లమెంట్ స్థాయి రైతు సదస్సు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంటు ప్రబారి మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు పాలన చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పార్టీలు రైతులను ముంచాయని అన్నారు. రాష్ట్రంలో గత పదేళ్ల బీఆర్ఎస్, కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ సీట్లు గెలిచి జాతీయ స్థాయిలో చేసేదేమీ లేదు. కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ దోపిడి పాలన, అక్రమాలు వస్తాయని ఆరోపించారు. ఆగస్టు 15 రుణమాఫీ చేస్తామని మరో అబద్ధం ఆడుతుందని అన్నారు. నరేంద్ర మోడీ రైతుల కోసం కిసాన్ కార్డ్ ,చిన్న పరిశ్రమల కోసం సబ్సిడీ రుణాలను ,ముద్రా రుణాలను, రైతులకు ఎరువులలో సబ్సిడీ ఇచ్చి ఎన్నో రకాలుగా రైతులను ఆదుకుంటున్నాడని అన్నారు. బీజేపీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని వరంగల్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి ఆరు రమేష్ కు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు దిండు సారయ్య, పరకాల నియోజకవర్గం కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, పార్లమెంటరీ కో కన్వీనర్స్ తాళ్ల పెల్లి కుమారస్వామి గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ది మహేందర్ రెడ్డి, మారపల్లి రామచంద్రారెడ్డి, బెజ్జంకి శేషాద్రి, సింగవేన రవీందర్ యాదవ్, తక్కళ్లపల్లి అమృతారావు, బండి కోటేశ్వర్, పోలుసాని తిరుపతిరావు, మధుకర్, మేకల రాజవీరు, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారంలో జిల్లా వైద్యాధికారి ఆకస్మికతనికి

## ప్రథమ చికిత్స కేంద్రంలో ధరల పట్టిని ప్రదర్శించాలి

## అనుమతి లేని లేబరేటరీ ఆసుపత్రులు సీజ్

## నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

బయ్యారం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా, బయ్యారం మండలంలో శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా శ్రీరామ క్లినిక్, అర్జున్ డయాగ్నోస్టిక్ సెంటర్, మధు ల్యాబ్, శ్రీ గట్టు ముఖాంబికా ప్రథమ చికిత్సాలయం తనిఖీ చేయడం జరిగింది. అనంతరం వారు





మాట్లాడుతూ, హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను ప్రదర్శించాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను మరియు వారి యొక్క అర్హత సర్టిఫికట్స్ ఆసుపత్రులలో వుంచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ సర్టిఫికట్స్ రెన్యూవల్ చేయించుకోవాలని ఆమె పేర్కొన్నారు. అర్హత లేకుండా నడిపిస్తున్న అర్జున్ దయాగ్నోస్టిక్ సెంటర్, మధు ల్యాబ్ లకు మరియు శ్రీ ముఖాంబికా ప్రథమ చికిత్సాలయం పరధికి మించి చికిత్స చేస్తున్నట్లుగా గుర్తించి నోటిస్ లు జారీచేయడం జరిగింది.ఈ తనిఖీ లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాగర్ , సి హెచ్ ఓ చందు, ఆరోగ్య విద్యా బోధకులు బి మహేందర్ రెడ్డి, డిపిఓ ఎన్హెచ్ఎం రుక్మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు..



## గుడుంబా స్థావరాలపై దాడి భారీగా గుడుంబా స్వాధీనం పలువురి పై కేసు నమోదు

### ఎక్సైజ్ సిఐ బిక్షపతి

గూడూరు ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య ): గుడుంబాస్తావరాల పై దాడి చేసి భారీగా గుడుంబాను స్వాధీన పరచుకుని పలువురుపై కేసు నమోదు చేసినట్లు గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం రోజున ఎక్సైజ్ ఎన్ బిక్షపతి విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు ఆధ్వర్యం లో శుక్రవారం రోజున ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ మండలం నాజీ తండా, బొటిమీది తండా గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండలం లోని లక్ష్మణ్ తండా గ్రామాల్లో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ వరంగల్, నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలసి జాయింట్ రైడ్స్ నిర్వహించడం జరిగిందనిఈ దాడులలో 14 కేసులు నమోదు చేసి, 9 మందిని అరెస్టు చేయడం జరిగిందని 175 లీటర్ల నాటు సారా 30 జుఙు చెక్కెర స్వాధీనం చేసుకొని, 5900 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని. ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఎన్ఫోర్స్మెంట్ సిఐ నాగేశ్వర్ రావు, టాస్క్ ఫోర్స్ సి ఏ రమేష్ చందర్, గూడూరు నర్సంపేట సిఐ నరేష్ రెడ్డి, ఎస్సై లు శార్వాణి, రాజేశ్వరి, శిరీష మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నుండి ఇప్పటి వరకు గూడూరు ఎక్సైజ్ స్టేషన్పరిధిలో నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 81 కేసులు నమోదు చేసి 43 మంది వ్యక్తులను అరెస్టు చేశామని 1368 లీటర్ల నాటు సారా, 1040 కిలోల బెల్లం 7 వాహనాలను స్వాధీనం చేసుకొని, 7279 లీటర్ల బెల్లం/ చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది. అదేవిధంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్ దుకాణాలపై దాడులు నిర్వహించి 36 మంది వ్యకులపై కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా 22 మంది పాత నేరస్తులను, అనుమానితులను తహసీల్దార్ ల ఎదుట బైండోవర్ చేయడం జరిగింది బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన ఇద్దరు వ్యక్తులు 1,00,000 రూపాయల జరిమానా చెల్లించడం జరిగిందని ఆయన అన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించండి

### మండల తహసిల్దార్ వీరభద్ర ప్రసాద్

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల విధులు సమ





ర్థగా నిర్వహించాలని తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్ బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు ప్రతి ఓటర్లు స్లిప్పులు అందేలా చూడాలని ప్రతి ఓటర్కు ఓటు వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు ఈ సమావేశంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

గూడూరు ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య): రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా





ఏర్పాటుచేసిన మండల ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న , మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ .ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ సొంత పార్టీకే ద్రోహం చేసే ఏ వ్యక్తినైనా విడిచి పెట్టే ప్రసక్తే లేదని పార్టీ రాయల్టీలో పార్టీ క్రమశిక్షణలో నడవాలని సూచించారు అలాగే ఎవరైతే గత ఎన్నికల్లో వెన్నుపోటు పొడిచే రాజకీయాలు చేసిన ప్రతి ఒక్కరికి ఆ స్టేజిపై నుంచి హెచ్చరించారు అట్లాంటి నాయకులకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు కావాలని గ్రూపు రాజకీయాలు చేసినా గ్రూపులు కట్టిన ఊకోపోయేదే లేదని వారి పైన కొరడా జులిపిస్తానని కఠినమైన హెచ్చరికలను జారీ చేశారుఎంపీ ఎలక్షన్ కోసం గూడూరు మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి



తలుపు తడుతూ ఒక్క అవకాశం ఇక్కడ బలరాం నాయక్ గారికి కేంద్రంలో రాహుల్ గాంధీ గారికి ఇచ్చి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని సూచించారు అనంతరంబి.అర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలు చేరిన ప్రతి వారికి సమకుచితమైన స్థానం ఉంటుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి,గారు,ప్రదీప్ రెడ్డి, గూడూరు మండల అధ్యక్షులు చిట్ట వెంకన్న, యూత్ అధ్యక్షులు బొల్లి కొండ మధు, కొమ్మాలు , రమేష్ , సతీష్ రావు, శ్రీపాల్ రెడ్డి , గూడూరు టౌన్ యూత్ అధ్యక్షులు మహేందర్ ,చంటి, కిషన్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

### బొడ్రాయి పండగతో గ్రామానికి మంచి రోజులవచ్చాయి
### ఆడబిడ్డలు చుట్టాలతో గ్రామంలో సంబరాలు
### గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

ఖానాపూర్ ఏప్రిల్ 25, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలో అశోక్ నగర్ గ్రామంలో బొడ్రాయి పండగ అంగరంగ వైభవం నిర్వహించడం జరిగింది. బొడ్రాయి ఉత్సవాలు భాగంగా మూడు రోజలు పూజలు పూర్తి చేసుకొని ఆడబిడ్డలతో పూజలు, హోమం కుంకుమ పూజ, బొడ్రాయి తల్లి కి జలాభిషేకం వివిధ రకాల పూజలు పూర్తి చేసుకొని బొడ్రాయి ప్రతిష్టపన అంగరంగ వైభవంగా జరిగాయి. అలాగే 'నేతకానీ' గ్రామ కులసంఘం





తరుపున గ్రామ బొడ్రాయి దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగినది. అలాగే ఇకనుండి ప్రతి సవంత్సరం జరుగు దసరా పండుగకు పట్టు వస్త్రాలను సమర్పిస్తామని నేతకాని కులసంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు మరియు అశోక్ నగర్ గ్రామ నేతకానీ పెద్దలు మరియు సభ్యులు అన్నారు. గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేశారు.గ్రామ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ముంజల సాయిలు, మరియు గ్రామ ముక్యులు ఇరుకు కోటేశ్వరరావు పి తిరుపతి రెడ్డి, బండి వెంకన్న, ఎల్డి శ్రీనివాస్, కొట్టెం నర్సయ్య, కుదురపాక రాములు, యాకాంతొా, వెంకన్న, గోవింద్ రవి,చింతకింది తిరుపతి, నరేందర్, పి రాములు, జనగం ప్రవీణ్ కుమార్, అన్ని కులం సంఘల పెద్దలు తెలిపారు.



## అంగరంగ వైభవంగా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం

### శోభాయాత్రలో ప్రత్యేకంగా నిలిచిన ఎద్దులబండ్లు
### వేద పండితులుశ్యామ్ రఘు

నెల్లికుదురు ఏప్రిల్ 26 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయంలోవేద పండితులుశ్యామ్ రఘు ఆధ్వర్యం లో గురువారంఅంగరంగ వైభవంగా రంగనాయక స్వామికళ్యాణ మహో త్సవాన్ని నిర్వహించారు.వివాహ అనంతరందేవాలయ ఆవరణంలోఎడ్ల బండ్లుతిరిగాయి.ఎడ్లబండ్లు తిరిగినానంతరం జరిగిన శోభాయాత్రను నిర్వహించారు.అనంతరం వేద పండితులు మాట్లాడుతూస్వామి వారి కృప కటాక్షాలుప్రతి ఒక్కరిపై ఉండాలని,ప్రతి ఏడాది దినదిన అభివృద్ధి చెందుతూ అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోశ్రీ రంగనాయక స్వామి భక్త బృందం,ప్రగతి స్కూలు అధినేత గొట్టుముక్కల ఆది రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# అనుమతులు లేని ఆస్పత్రులను మూసివేయాలి

### నామమాత్రపు ఎంక్వయిరీల వల్ల ప్రజలకు ఏమి లాభం లేదు
### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య: అనుమతి లేని ఆస్పత్రులను మూసివేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ఎంసికి,ఎంసీ ఐ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా అర్హతలు లేకున్నా వైద్యం చేస్తూ వివిధ పరీక్షలు చేస్తూ ఆన్టీ బయటిక్ ఇస్తూ, లైసెన్స్ లేని లాబ్స్ నడిపి స్తూ ,మెడిసిన్ సూచిస్తూ ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం చేస్తున్న ఆసుపత్రు లను మూసివేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అమాయకత్వాన్ని నమ్మకాన్ని ఆసరా చేసుకొని లెటర్ హెడ్స్ మైంటైన్ చేస్తున్న వ్యక్తులు ఆస్పత్రులు ఎన్నో ఉన్నాయని అయినా అధికారులు పట్టిచ్చుకున్న పాపాన పోలేదని ,నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసిన ఆధారాలతో సహా నిరూపించిన స్పందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంవత్సరానికి ఒకసారి తనిఖీలు చేయడం వల్ల ప్రజలకు ఏం లాభం ఉండదని నిజంగా వైద్యానికి శాఖకి ప్రజా ఆరోగ్యాల మీద చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎవరైతే నకిలీ వైద్యులు ఉన్నారో ఏవైతే అర్హతలు లేకుండా నడుస్తున్న ఆసుపత్రులు ఉన్నాయో వాటిపై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే సీజ్ చేయాలన్నారు. ఆస్పత్రి నిర్వహిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టి చట్ట విరుద్ధంగా పనిచేసే ఏ వ్యక్తినైనా ప్రభుత్వం శిక్షిస్తుంది అనే విధంగా ప్రజల్లో నమ్మకం కలిగే విధంగా అధికారులు వ్యవహరించాలన్నారు. అధికారులు ఎన్నిసార్లు తనిఖీలు చేసినా ఎటువంటి ప్రయోజనం లేదని మరల యధా



విధంగా ఆస్పత్రులు నడిపి స్తున్నారని దీనిపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు .ప్రభు త్వ ఆసుపత్రుల పైన అవగా హన కల్పిస్తూ ప్రభుత్వ వైద్యం పై నమ్మకం కలిగే విధంగా తక్షణ చర్యలు తీసు కోవాలని, లేకపోతే అధికా రులు అనుమతులు లేని ఆ సుపత్రుల యాజమాన్యాలు అర్హత లేకుండా వైద్యం చేస్తున్న వ్యక్తులు లోపా యికార ఒప్పందం చేసుకు న్నారని ప్రజలు అనుకునే ప్రమాదం ఉందని తెలిపారు. అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని లేకపోతే ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖపై అధికా రులపై ప్రజలకు నమ్మకం పోతుందని అన్నారు . ఆసుపత్రులకు ఏవి అనుమ తులు ఉన్నావో ఏవి అనుమతులు లేనివో ఏ వ్యక్తి లైసెన్స్ గా పని చేస్తున్నారో బహిరంగ ప్రకటన చేసి ప్రజల భవిష్యత్తును కాపాడాలని అన్నారు. అనుమ తులు ఉన్న హాస్పిటల్స్ లో కూడా ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత పై అవగాహన

### ఐసిడిఎస్ సూపర్ వైజర్ మంజుల

చెన్నారావుపేట ఏప్రిల్ 26 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని కంది గడ్డ తండ అంగన్వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత పై ఐసిడిఎస్ సూపర్ వైజర్ మంజుల తల్లులకు శుక్రవారం అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు శారీరక, సాంఘిక, మానసిక భాష భావోద్వేగాల అభివృద్ధికి అంగన్వాడి సెంటర్ లో నిర్వహించే పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు పిల్లలకి ఏ విధంగా ఉపయోగపడతాయో కూలంకషంగా వివరించారు. ప్రతి పిల్లవాడి విద్యాభ్యాసానికి పునాది అంగన్వాడి కేంద్రం అని ప్రతి పిల్లవాడి సామర్థ్యాలు నాలుగు నెలలకు ఒకసారి అసెస్మెంట్ చేయడం జరుగుతుందని దీని ద్వారా పిల్లవాడికి ఏ విధమైనటువంటి లోపం ఉన్నా ప్రాథమిక దశలోనే గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. కనుక మూడు సంవత్సరాలు పూర్తయిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే పూర్వ ప్రాథమిక విద్యకి పంపించాలని తల్లులకు



సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.